# అనుమాన ప్రమాణము

## అనుమితి

- ✓ అనుమితి అనగా – వ్యాప్యమగు వస్తువునకు వ్యాప్యత్వముగలదని తెలుసుకొనుటవలన వ్యాప్యక విశేషమును దెలిసికొనుట
- ✓ ఒక హేతువుచే(ధూమము) ఒకసాధ్యము(అగ్ని ) ఊహించుట అనుమితి యగును.. హేతువు వ్యాప్యము – అగ్ని సాధ్యము, వ్యాపకము
- ✓ సాధ్యమగు అగ్ని హేతువగు ధూమము ఉన్నచ్చోట్ల తప్పక ఉండును, అంతియుకాక ధూమములేని అయోగోలకమునందును ఉండును.
- ✓ అనుమితికి కరణము అనుమానము

## వ్యాప్తి

- ✓ నిరుపాధికముగానున్న నియత సంబంధము వ్యాప్తి
- ✓ పలు సార్లు చూచుటవలన “అగ్ని ఉన్నచోటనే ధూమముండును, అగ్ని లేనిచో ధూమముండదు. కావున ధూమమున్నచో అగ్ని ఉండును. - వ్యాప్తి

## వ్యాప్తి

### అన్వయవ్యాప్తి

- ✓ సాధన విధౌ సాధ్యవిధి
- ✓ ఏదేది ధూమము కలదియో అదియెల్ల అగ్ని కలది.

### వ్యతిరేకవ్యాప్తి

- ✓ సాధ్యానిషేధే సాధన నిషేధం
- ✓ ఏది అగ్ని లేనిదో అదియెల్ల ధూమము లేనిది
- ✓ ధూమములేనిదియెల్ల అగ్ని లేనిది , అను రీతిగలది వ్యతిరేకవ్యాప్తి అని భ్రమ పడరాదు

## వ్యాప్తి – ఉపాధి( దోషము)

- ✓ సాధ్యము వ్యాపకమై, సాధనము వ్యాప్యమైనచో అది ఉపాధి

### ఆర్ద్రేంధన సంయోగము

- ✓ ఇది అగ్ని కలది కావున ధూమము కలదగును
- ✓ అయోగోలకమునందున ధూమము ఉండదు

### శాకపాకజత్వము

- ✓ వీడు మైత్రితనయుడు కావున నల్లనివాడు

## ఉపాధి

### నిశ్చితము

- ✓ సేవా దుఃఖ హేతుః
- ✓ పాపారబ్ధత్వము దుఃఖ హేతుత్వమునకు వ్యాపకముగుచు సేవకు అవ్యక్పకమైనది కావున ఉపాధి అయ్యేను (రాజసేవ)
- ✓ ఈ పాపరాబ్ధత్వము ఈశ్వర సేవయందు లేదు. నిశ్చితోపాధి

### శంకితము

- ✓ జీవుడు శరీరావసానమున ముక్తి పొందును
- ✓ ఉన్నదో లేదో కావున శంకితము


వ్యాప్యం – సాధనం/లిగం
వ్యాప్తి
పక్షధర్మత
అనుమిత్యంగభూత ములైనది
పక్షధర్మత్వం
సపక్షసత్వం
విపక్షాద్వ్యావృత్తి:
అభాదిత విషయత్వం
అసత్ప్రతి పక్షత్వమ్
✓ పక్షమునందుడుట
✓ పర్వతో వహ్ని మాన్
✓ సాధింపదలంచిన ధర్మముతో (వహ్ని) కూడిన ధర్మి (పర్వతము)
✓ సపక్షమునందుండుట
✓ సాధింపవలచిన వఃనికి సజాతీయమగు వహ్నిగల మహానసాదికము ( వంటిల్లు) సపక్షము
✓ విపక్షములేకుండుట
✓ సాధ్యముగాని దాని సజాతీయము గాని లేనిది విపక్షము.
✓ వహ్నియానిసాధ్యము లేని హ్రదము విపక్షము
✓ అభాదితవిషయత్వము
✓ ప్రబలమగు ప్రమాణముచే పక్షమునందు నిశ్చయముగా సాధ్యము లేకుండుట భదిత విషయత్వము . (హ్రదమునందగ్ని)
✓ అట్టిది కాకుండుట అభాదిత
✓ సమబలములైన రెండు ప్రమాణముల యొక్క ఉపరోధములేకుండుట


వ్యాప్యం – సాధనం/లిగం
అన్వయవ్యతిరేకి
కేవలాన్వయి
పైన చెప్పిన 5 రూపములైన పక్షధర్మత
✓ విపక్ష రహితమగు వ్యాప్యము
✓ పైన చెప్పిన 4 రూపములైన పక్షధర్మత (విపక్షము కాని మిగతావి)

- అనుమానం
  - స్వార్థము
    - ✓ తన వ్యాప్తి జ్ఞానము తనకు మాత్రమే కల్గించుట
    - ✓ తాను తరుచూగా చూచుటచేత వహ్ని ధూమములకు వ్యాప్తిని గ్రహించి, పర్వత సమీపమునకు బోయినపుడచట అగ్నిగలదాలేదా యనిసంశయించి ధూమమునుచూచి వ్యాప్తి నిర్మించి పర్వతమున
  - పరార్థము
    - ✓ తాను అనుమానించి ఇతరులకు తెలియుటకై పంచావయవవాక్యమును బోధించుట
    - ✓ వహ్నిని చూచి ఇతరాలుకు బోధించుట

- అనుమానబోధక వాక్యం
  - ప్రతిజ్ఞ
    - ✓ సాధ్యము కలదిగా చెప్పు వాక్యము
    - ✓ పర్వతము వహ్ని కలది
  - హేతువు
    - ✓ ధూమము కలది కనుక అనురీతిని లింగమును చెప్పుట.
  - ఉదాహరణ
    - ✓ వ్యాప్తిని నిర్దేశించుచు దృష్టాంతమును చూపుట ఉదాహరణము
      - అన్వయ – ధూమము గల దేల్ల అగ్నికలదగును , మహానసము వలే
      - వ్యతిరేకి – మహాసముద్రము వలే అగ్నిలేనదియెల్ల బోగలేకయుండును.
  - ఉపనయము
    - ✓ దృష్టాంతమును చూపుచు పక్షమునందు హేతువు ఉపసంహరించుకొనుట
      - అన్వయ – అట్లే ఇదియు ధూమము కలిగినది
      - వ్యతిరేకి – అట్లే ఇదియు నిర్ధూమము కాదు.
  - నిగమనము
    - ✓ హేతుపూర్వకముగా పక్షమునందు సాధ్యమును ఉపహరించుచూ చెప్పిన వాక్యము
      - అన్వయ – ఆ కారణముచే ఇది అగ్ని కలది
      - వ్యతిరేకి - అందుచే ఇది అగ్నిరహితము కాదు

# హేత్వాభాసములు

## ఆసిద్ధము

### స్వరూప ఆసిద్ధము

- ✓ ఘటమువలే జీవుడు అనిత్యుడు చక్షురిషయుడు కావున

### ఆశ్రయ ఆసిదము

- ✓ అరువిందత్వ అనుబడు హేతువున ఆశ్రయమగు వ్యోమారవిందము అసిద్ధము కావున ఈహేతువు ఆశ్రయ అసిద్ధము

### వ్యాప్యత్వ ఆసిద్ధము

1. వ్యాప్తిగ్రాహక ప్రమాణములేనందున వ్యాప్యత్వ అసిద్ధము (ఏది సద్వదార్థమొ అది క్షణికము)
2. ఉపాధి యుక్తమగుటచే వ్యాప్యత్వ అసిద్ధము. (క్రతు బహ్యా హింసవలే హింసకావున అగ్నిషోమీయహింసము)

## విరుద్ధము

- ✓ సాధ్య విపరీత వ్యాప్తిగల హేతువు
- ✓ కృతకము కావున కాలమువలే ప్రకృతి నిత్యము

## అనైకాంతికము

1. సాధారణ – పక్షమునను సపక్షమునను విపక్షముననుగూడ నుండునది. (ప్రమేయమగుటవలన కాలమువలే శబ్దము నిత్యము)
2. అసాధారణ – సపక్షమున విపక్షమున ఉండనిది. (గంధవంతి కావున వ్యోమమువలే భూమి నిత్యము)

## ప్రకరణసమము

- ✓ సాధ్య విపరీత సాధక హెత్వంతరముకలది
- ✓ నిత్యధర్మ రహితుడు ఆగుటవలన ఈశ్వరుడు అనిత్యుడు

## కాలాత్యయాపదిష్టము

- ✓ ఏ హేతువునకు సంబంధించినపక్షము సాధ్యభావము కలదగునో ఆ హేతువు.
- ✓ పదార్థము కావున జలమువలే అగ్ని చల్లది

## అనుమాన ప్రమాణములలో – అంతర్భవించినవి

### ఉపమానము
- ✓ అతిదేశ వాక్యర్థ స్మరణ సహకారముగల సాదృశ్యవిశిష్ట పిండగ్రహణము
- ✓ గవయము గోవులవలే ఉండును

### ఉపమితి
- ✓ ఉపమానముువలన ఇది గవయము అను జ్ఞానము జనించును.

ఇది ఉపమితి

### అర్థాపత్తి
- ✓ ఒక పురుషుడు బలసియుండెను. కానీ పగటి భోజనము చేయడు.అట్టివానిని చూచి ఇతడు రాత్రియందు భోజనము చేయునని ఊహించును

### తర్కము
- ✓ వ్యాప్యము అంగీయరించి వ్యాపకమునకు ప్రసక్తిని తెచ్చుట
- ✓ వహ్న్యాభావము అంగీకరించి దానిమూలమున వ్యాపకమగు ధుమాభావమునకు ప్రసక్తి

### ఛల
- ✓ వక్త అభిప్రాయమునకు విరుద్ధముగా అతనిశబ్దమున కర్థమును కల్పించిచెప్పుట
- ✓ నవ – నూతన అని చెప్పక 9 అని చేప్పుట

### జాతి
- ✓ ప్రతివాదిపై చేసిన దోషారోపము తనకునూ వర్తించుట

### నిగ్రహ
- ✓ పరాజయ హేతువు.

ఛల, జాతి, నిగ్రహ – వర్జనీయములు

## కథ

పరస్పర విర్ధముగా వాదించు ఇద్దరి వ్యయ్వహారముకథ

### వాదము
- ✓ ప్రమాణతర్కములను అవలంబించి తత్వ నిర్ణయణముకై పరస్పర విరుద్ధముగావాదించు ఇద్దరి వ్యవహారము

### జల్పము
- ✓ పక్షద్వయమునందు సాధనసంపత్తికల్గి జయర్థలగు కథ

### వితండము
- ✓ ఒకరు స్వపక్ష సాధనముకల్గియుండ రెండోవవాది తనపక్షమును స్థాపించుకొనకు పరపక్ష దూషణము మాత్రము చేయుట